నమస్తే తెలంగాణ

మెదక్

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 14°

ఆదివారం 7, జనవరి 2018 | ntnews.com ntmedak.com | పేజీలు : 16



- సంబురంగా ఉపసభాపతి జన్మదిన వేడుకలు
- చిన్నశంకరంపేటలో హోమం.. ఏడుపాయల వనదుర్గమ్మకు ప్రత్యేక పూజలు
- మెదక్‌లో రక్తదాన శిబిరం.. నాయకుల బైక్ ర్యాలీలు
- మార్కెట్ కమిటీ ప్రాంగణంలో హమాలీలకు బట్టల పంపిణీ
- క్యాంపు కార్యాలయంలో కేక్ కోసిన డిప్యూటీ స్పీకర్ దంపతులు
- 70 మంది కార్యకర్తలు, నాయకుల రక్తదానం
- వందమంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ
- డిప్యూటీ స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు

9

కేకుల కోత..నినాదాల మోత



మెదక్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును కోస్తున్న డిప్యూటీ స్పీకర్ దంపతులు

నేడు నమస్తే ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహణ

హాజరుకానున్న డిప్యూటీ స్పీకర్, ఇతర ప్రముఖులు

'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు జరుగనున్నాయి. జిల్లా కేంద్రమైన మెదక్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ముగ్గు రంగులతో సమయంలోపు హాజరుకావాలి. విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్న డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా.. ప్రథమ (రూ.5000), ద్వితీయ (రూ.3000), తృతీయ (రూ.2000) బహుమతులు అందించనున్నారు. 10 మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా ఉంటాయి. ఇంకేం ఆలస్యం.. మంచిమంచి ముగ్గులు వేయండి. బహుమతులు గెలుచుకోండి.

- మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

డాక్టర్ అని వాడితే ఖబడ్దార్





గ్రామంలో నొప్పొచ్చినా, జ్వరమొచ్చినా వెంటనే ఆర్ఎంపీ లేదా పీఎంపీ వద్దకెళ్తాం. ఆయన దగ్గరున్న మందు లేదా ఇంజక్షన్ ఇచ్చి తాత్కాలికంగా నయం చేస్తాడు. కానీ కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు అర్హత లేకుండా, స్థోమతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆపరేషన్లు, అబార్షన్లతోపాటు సంతనలేమి వారికి చికిత్సలూ చేస్తున్నారు. అత్తెసరు నాలెడ్జితో వైద్యమందిస్తూ ప్రాణం మీదకు తెస్తున్నారు. వీరి ఆటకట్టించేందుకు వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలకు సిద్ధమవుతోంది. జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు ఏర్పాటు చేసిన క్లినిక్‌లను తనిఖీ చేయనున్నారు. నిబంధనల మేరకు క్లినిక్‌లు నడుపుతున్నారా..? లేదా..? పరిశీలిస్తారు. పేరుకు ముందు డాక్టర్ అని రాసి ఉంటే కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు త్వరలో తనిఖీలు నిర్వహించనున్నాయి. ప్రధానంగా రామాయంపేట, చేగుంట, తూప్రాన్ ప్రాంతాల్లో నాటు వైద్యులు ఎక్కువగా ఉన్నారు. వీరు కాళ్లు, చేతులు విరిగితే చెట్ల మందు పేరిట వైద్యం చేస్తున్నారు. అంతేకాకుండా చాలాచోట్ల పీఎంపీలు, ఆర్ఎంపీలు మహిళలకు అబార్షన్లు చేస్తున్నారు. నెలలు నిండినా ప్రమాదకర మాత్రలు సిఫార్సు చేస్తూ ప్రాణాలు బలితీసుకుంటున్నారు. ఇలాంటి వారిపై వైద్య ఆరోగ్యశాఖకు కుప్పలు తెప్పలు ఫిర్యాదులందాయి. జిల్లావ్యాప్తంగా సుమారు 500 మంది ఆర్ఎంపీలు, పీఎంపీలు ఉన్నట్లు అంచనా వేసిన అధికారులు, ఇప్పటికే వారి పేర్లు, చిరునామాలు సేకరించారు.

- మెదక్ మున్సిపాలిటీ

- ఆర్ఎంపీలు, పీఎంపీలకు సర్కారు హెచ్చరిక
- డాక్టర్ అని వాడినా, ఉపయోగించినా కఠిన చర్యలు
- అర్హతకు మించి వైద్యం చేస్తున్న వారిపై గట్టి నిఘా
- క్లినిక్‌లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- ప్రాథమిక చికిత్సలు మాత్రమే అందించాలి
- కసరత్తు ప్రారంభించిన వైద్యఆరోగ్య శాఖ
- త్వరలో అన్ని ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు
- తనిఖీలకు ప్రత్యేక అధికార బృందాలు
- జిల్లావ్యాప్తంగా ఇప్పటికే ఆర్ఎంపీ, పీఎంపీల వివరాల సేకరణ

2

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయం

ధాన్యం నిల్వకు కవర్ షెడ్లు, ఆరబెట్టడానికి ఫ్లాట్‌ఫామ్‌ల నిర్మాణం

ఆర్‌కేవీవై పథకం ద్వారా రూ. 62 లక్షలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి వెంకట్‌రెడ్డి

టేక్మాల్ : రైతుల అవసరాల కోసం పురాతన రైస్ మిల్లు స్థలంలో ఫ్లాట్‌ఫామ్, కవర్ షెడ్ల నిర్మాణం చేపడుతామని జిల్లా సహకార శాఖాధికారి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. టేక్మాల్ పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టేక్మాల్ సంఘం ఆస్తులు, భవిష్యత్తు అభివృద్ధి పనులను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి ఫ్లాట్‌ఫామ్, ధాన్యం అమ్మేంత వరకు నిల్వ ఉంచడానికి కవర్ షెడ్లు నిర్మించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఒక్కో ఫ్లాట్‌ఫామ్ నిర్మాణానికి రూ. 27లక్షల చొప్పున రెండు ఫ్లాట్‌ఫామ్‌లకు, ధాన్యం నిల్వ కోసం కవర్ షెడ్ల కోసం రూ. 8 లక్షలు ఆర్‌కేవీవై కింద నిధులు ఉన్నాయని చెప్పారు. 1967లో అప్పటి ఎల్‌ఏసీఎస్ (విశాల సహకార సంఘం) 3.35 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసిందన్నారు. మార్క్‌ఫెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఆ స్థలంలో రైసు మిల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇది దాతలు ఇచ్చిన స్థలంగా ప్రచారం జరుగుతున్న దాంట్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇందుకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని, ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదన్నారు. పలు పేర్లతో ఉన్న సహకార సంఘాలు విలీనమై 1987లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పడిందన్నారు. అప్పటి వరకు ఉన్న ఆస్తులు, అప్పులు సైతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. అలా వచ్చిన ఆస్తులతోపాటు మండల ప్రభుత్వ భవన సముదాయాల ఆవరణలో ఒక భవనం, టేక్మాల్ గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ఉందన్నారు. ఈ గోదాం మరమ్మతులకు ఇటీవల రూ.6.20 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రూ. 12 లక్షలతో సంఘానికి నూతన భవనాన్ని నిర్మించామని చెప్పారు. అనంతరం రైసు మిల్లు స్థలాన్ని పరిశీలించి స్థలం చుట్టూ పెన్సింగ్ వేయించాలని ఆదేశించారు. ఇందులో ఏమైనా సమస్యలు న్యాయపరంగా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్‌రెడ్డి, సీఈవో వేణుగోపాల్, డైరక్టర్లు గోవిందచారి, యాదయ్య ఉన్నారు.

ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయండి



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఎస్ఈయూ నాయకులు

రామాయంపేట: నేడు గజ్వేల్‌లో తలపెట్టే ఆయుత ధర్మదీక్షను జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యాదవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నవీన్ రత్నాకర్‌లు అన్నారు. శనివారం నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో కరపత్రం ఆవిష్కరించి ధర్మదీక్షను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాతపెన్సన్ విధానాన్నే ప్రవేశ పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు మన సమస్యల కోసమే ధర్మదీక్షను నిర్వహిస్తున్నామని, సమస్యల పరిష్కారం కోసం సభను విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో శేఖర్, శ్రీకాంత్ ఉన్నారు.

9న లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

మెదక్ మున్సిపాలిటీ : అంధుల అక్షర ప్రధాత లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఈ నెల 9వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మహిళా, శిశు వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతిపద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9.30 గంటలకు కలెక్టర్ కార్యాలయం గేటు నుంచి కలెక్టరేట్ వరకు అంధులచే ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని అంధులందరూ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

డాక్టర్ పదం వాడితే చర్యలు

- క్లినిక్‌లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- ప్రాథమిక చికిత్సలు మాత్రమే అందించాలి
- కసరత్తు ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ
- తనిఖీలకు ప్రత్యేక అధికార బృందాలు
- జిల్లావ్యాప్తంగా ఆర్‌ఎంపీ, పీఎంపీల వివరాల సేకరణ




మెదక్ మున్సిపాలిటీ : జిల్లాలోని ఆర్‌ఎంపీ, పీఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్, ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్)లు ఏర్పాటు చేసిన క్లినిక్‌లను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేయనున్నారు. జిల్లాలోని తూప్రాన్, రామాయంపేట, నర్సాపూర్, చేగుంట తదితర మండలాల్లో ఏర్పాటు చేసుకున్న క్లినిక్‌లు నిబంధనల ప్రకారం కొనసాగుతున్నాయా లేదా పరిశీలిస్తారు. డాక్టర్ అనే పదం వాడిన వారిపై, అలాగే శస్త్ర చికిత్సలు, అంతకుమించి వైద్య సేవలు అందించే క్లీనిక్‌లపై చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా అధికార బృందాలను నియమిస్తున్నది. మరికొన్ని రోజుల్లో ఈ తనిఖీలు ప్రారంభం కానున్నాయి.

జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో సుమారు 500 మంది ఆర్‌ఎంపీ, పీఎంపీలు వైద్య సేవలందిస్తున్నారు. జిల్లాలోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఒక అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో వీరి చిరునామాలను వైద్యారోగ్య శాఖ సేకరించింది. అయితే జిల్లా వ్యాప్తంగా చెట్ల మందు పేరిట కాళ్లు, చేతులు విరిగితే నాటు వైద్యం చేసే ప్రాక్టీషనర్లు ఎంతో మంది ఉన్నారు. రామాయంపేట, చేగుంట, తూప్రాన్ ప్రాంతాల్లో ఈ వైద్యులు ఎక్కువగా ఉన్నారు. అంతేకాకుండా మహిళలకు అబార్షన్లు చేస్తున్న వారు, సంతానలేమి సమస్యలకు చికిత్సలు అందిస్తున్న వారు కూడా ఉన్నారు. గతంలో మెదక్‌లోని క్లీనిక్‌లలో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు రోగులకు శస్త్ర చికిత్సలు చేసిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో కూడా మహిళలకు అబార్షన్లు చేసిన ఘటనలు కోకొల్లలు.

రోగుల ప్రాణాలతో చెలగాటం...

అసలు ఆర్‌ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం గుర్తింపు పొందిన దవాఖానలకు పంపాలి. అంతేకానీ చాలా చోట్ల ఆర్‌ఎంపీలు, పీఎంపీలు సొంతంగా వైద్యం చేస్తున్నారు. దీంతో వారు చేస్తున్న వైద్యం వికటించి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇదిలా వుండగా జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల పీఎంపీలు, ఆర్‌ఎంపీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మహిళలకు అబార్షన్లు చేస్తున్నారు. కొంత మంది ఆర్‌ఎంపీలు, పీఎంపీలు నెలలు నిండినా ప్రమాదకర మాత్రలు సిఫారసు చేస్తూ గర్భిణుల ప్రాణాలు బలిగొంటున్నారు. గర్భస్రావాలు సైతం చేస్తున్నారు. దీంతో ఆర్‌ఎంపీ, పీఎంపీల ఆగడాలపై వైద్య శాఖకు ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర వైద్య శాఖ నియంత్రణ చర్యలకు పూనుకున్నది.


ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి



ఆర్‌ఎంపీ, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి. ఆర్‌ఎంపీ, పీఎంపీలు నిబంధనల ప్రకారమే కొనసాగాలి. ప్రాక్టీషనర్ పేరు వాడాలి. ఆర్‌ఎంపీలు, పీఎంపీలు డాక్టర్ అనే పదం ఎక్కడ కూడా వాడకూడదు. త్వరలో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి పరిశీలిస్తాం. తప్పనిసరిగా గుర్తింపు పొందాలి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

- డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డీఎంహెచ్‌వో

ఘణపూర్ ఆయకట్టుకు సింగూరు నీరు



ఘణపూర్ ఆనకట్టలోకి చేరిన నీరు

కొల్చారం /పాపన్నపేట: ఘణపూర్ ఆయకట్టుకు సింగూరు నీళ్లు శనివారం చేరాయి. ఇక ఆయకట్టు పరిధిలో యాసంగి సంబురం సాగనున్నది. ఈ యేడాది మోస్తరు వర్షాలు కురియగా కొల్చారం మండలంలో భూగర్భజలాలు అంతగా పెరుగలేదు. మండలంలోని సుమారుగా 10 గ్రామాల పరిధిలో మంజీరా పరివాహకప్రాంతం, ఘన్‌పూర్ ఆయకట్టు ఉండడంతో యాసంగిలో సింగూరు నుంచి నీళ్లు వదులుతారనే ఆశతో రైతాంగం వరినారుమళ్లు పోశారు. భూగర్భజలాలు తగ్గిపోవడంతో రైతులు మంజీరానదిపై ఆధారపడి కోనాపూర్, ఏటిగడ్డమాందాపూర్, పైతర, తుక్కాపూర్, సంగాయిపేట, చిన్నాఘన్‌పూర్, రంగంపేట, పోతంశెట్‌పల్లి గ్రామాల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పెద్ద ఎత్తున పైప్‌లైన్లు వేశారు. యాసంగి వరినాట్ల సీజన్ ప్రారంభం కావడంతో మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు సింగూరు నుంచి 0.35 టీఎంసీల నీటిని గురువారం విడుదల చేశారు. మంజీరానదిలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన పైప్‌లైన్లతో ఎక్కడి మడుగులు అక్కడ ఎండిపోవడంతో సింగూరు నుంచి విడుదల చేసిన నీళ్లు నెమ్మదిగా వస్తుండడంతో రెండు రోజుల అనంతరం శనివారం ఘన్‌పూర్ ఆయకట్టును చేరాయి. కాగా ఆనకట్ట పూర్తి స్థాయిలో ఇంకా నిండలేదు. అయినప్పటికీ ఆయకట్టు పరిధిలో వరినారుమళ్లు ఎండిపోతున్నాయని రైతుల విజ్ఞప్తి మేరకు వెను వెంటనే ఎంఎన్, ఎఫ్ఎన్ కాల్వలకు నీటిని విడుదల చేశారు.

రైతుల ఆనందం..

సింగూరు జలాలు జిల్లా వాసులకే అన్న సీఎం కేసీఆర్ హామీ ప్రకారం యాసంగి సీజన్ కోసం సింగూరు నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతగా 0.35 టీఎంసీల నీటిని విడుదల చేయగా, మరో నాలుగుసార్లు నీటిని విడుదల చేస్తే ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరిపంటకు ఢోకా ఉండదని రైతులు అంటున్నారు.

జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఐదుగురి ఎంపిక



ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

చేగుంట : జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు మెదక్ జిల్లానుంచి ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ కరణం గణేశ్ రవికుమార్ తెలిపారు. ఈనెల 9,10,11,12తేదీల్లో నల్గొండ జిల్లా డాన్‌బాస్కోపాఠశాలలో జరిగే 63వ స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ జాతీయస్థాయి పోటీలకు చేగుంట నుంచి తరలివెళ్లారు. అండర్14 ఈఫీ విభాగంలో నిషాంత్, సాబేర్ విభాగంలో మేఘన, ఈఫీ విభాగంలో ముకేశ్‌యాదవ్, అండర్17ఫైల్ విభాగంలో రాజేశ్, ఈఫీ విభాగంలో శివకుమార్‌లు ఎంపికైనట్లు గణేశ్‌రవికుమార్ తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు 18 మంది ఎంపిక

మెదక్, నమస్తే తెలంగాణ : జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో బాలికల, మహిళల జిల్లాస్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీ ఎంపికలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 56 మంది పాల్గొనగా 18 మందిని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ నెల 9 నుంచి 11 వరకు నిజామాబాద్‌లో జరిగే పోటీల్లో జిల్లా తరపున పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ ఎంపికల్లో అసోసియేషన్ బాధ్యులు రూపేందర్, పీఈటీలు శోభారాణి, గీత, సుదర్శనం పాల్గొన్నారు.

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ : మహిళా శిశు సంక్షేమ శాఖ, ఏఆర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన ఉచిత టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు మెదక్ సీడీపీవో స్వరూప తెలిపారు. మెదక్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న 10 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కిశోరబాలికలు, మహిళలు ఈ శిక్షణ కేంద్రంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని పట్టణ శివారులోని హౌసింగ్ బోర్డు కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి గల యువతులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎంపీడీవో కార్యాలయం కాంప్లెక్స్‌లోని సీడీపీవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఎరువుల విక్రయాలు సాఫీగా..

- అమల్లోకి నూతన విధానం
- పీవోఎస్ మిషన్ల ద్వారానే అమ్మకాలు
- అక్రమాలకు కళ్లెం

మెదక్, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు జనవరి 1 నుంచి పీవోఎస్ మిషన్లతో ఎరువుల అమ్మకాలను జరుపుతున్నారు. జిల్లాలో 172 మంది ఎరువుల డీలర్లు ఉండగా.. వారందరికీ పీవోఎస్ మిషన్లు నవంబర్ మాసంలోనే అందజేశారు.





ఎరువుల అమ్మకాలను పీవోఎస్ మిషన్లతో చేపడుతూ రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. నత్రజని, భాస్వరం, పొటాష్, మిశ్రమ తదితర అన్ని రకాల రసాయన ఎరువులను రైతులు ఈపాస్ యంత్రం ఆధారంగానే కొనుగోలు చేస్తున్నారు. ఆధార్ కార్డు వివరాలను పీవోఎస్ మిషన్ల సాయంతో వేలిముద్ర వేసి రైతులు ఎరువుల అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలో ఏటా 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 12 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 8 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ, 10 వేల మెట్రిక్ టన్నుల పొటాష్ అవసరం పడుతుంది. ఆధార్ ఆధారితంగా ఎరువులను కొనుగోలు చేసినప్పుడు రైతులకు మేలు కలుగుతుంది. అనధికారికంగా పీవోఎస్ మిషన్ల సాయం లేకుండా జీరోగా ఎరువులను అమ్మితే నేరంగా పరిగణించి సదరు వ్యాపారులపై కేసులు నమోదు చేసి లైసెన్స్‌ను రద్దు చేస్తారు. దీని ద్వారా జీరో క్రయవిక్రయాలు, నకిలీల అమ్మకాలు నిరోధించబడుతాయి. జిల్లా వ్యాప్తంగా బుధవారం నాటికి 250 టన్నుల విక్రయాలు జరిగినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

ఎలాంటి ఇబ్బంది లేదు



వేలిముద్ర వేసి ఎరువులను కొన్నా. ఎలాంటి ఇబ్బంది లేదు. వివరాలు అన్నీ తీసుకున్నారు. బిల్లు సైతం ఇవ్వడంతో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదు. రైతులకు సరైన ధరకే ఎరువులు దొరుకుతున్నాయి. బిల్లులు ఉంటాయి కాబట్టి నమ్మకముంటుంది.

- ఆకుల మోహన్, రైతు

ఇంటర్నెట్ సమస్య



గ్రామాల్లో ఇంటర్నెట్ సమస్యతో అమ్మకాల విషయంలో ఆలస్యమవుతుంది. ఆధార్ అనుసంధానం ఇబ్బందులు తెస్తుంది. ఇంటర్నెట్ సమస్య లేకుండా చూడాలి.

- కొమురయ్య, రైతు

పీవోఎస్ మిషన్లతోనే అమ్మకాలు



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జనవరి 1 నుంచి అన్ని రకాల రసాయన ఎరువుల అమ్మకాలను పీవోఎస్ మిషన్లతోనే జరుపుతున్నాం. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేకపోగా, రైతులు సైతం ఆధార్‌కార్డును వెంట తెచ్చుకొని ఎరువులను తీసుకుంటున్నారు.

- శేఖర్, ఎరువుల దుకాణ యజమాని

కొబ్బరికాయలో..

కొత్త వింత



ఒకే కాయలో నాలుగు కొబ్బరి ముక్కలు

నర్సాపూర్ రూరల్: సాధారణంగా ఎక్కడైనా కొబ్బరి కాయ కొడితే రెండు కొబ్బరి ముక్కలు మాత్రమే కనబడుతాయి. కానీ నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట సమీపంలో వెలసిన జల హనుమాన్ ఆలయం వద్ద అద్భుతం జరిగింది. హనుమాన్ భక్తుడొకరు శనివారం జల హనుమాన్ ఆలయంలో దేవుడికి కొబ్బరికాయ కొట్టగా.. అందులో రెండు కొబ్బరిముక్కలకు బదులు నాలుగు ముక్కలు దర్శనమిచ్చాయి. భక్తుడు ఆశ్చర్యపోయి ఆలయ పూజారికి కొబ్బరి ముక్కలను చూపించాడు. దేవాలయానికి వచ్చిన భక్తులు ఆ కొబ్బరి ముక్కలను ఆసక్తిగా తిలకించారు.

ఎస్ఐ కుటుంబాన్ని ఆదుకుంటాం

సిద్దిపేట టౌన్: కుకునూరుపల్లి ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి కుటుంబానికి ప్రభుత్వపరంగా రావాల్సిన భద్రత, గ్రూపు ఇన్సూరెన్స్, లీవ్‌ఎన్ క్యాష్‌మెంట్ తదితర అలవెన్స్‌లు మొత్తం రూ.11 లక్షలు మంజూరయ్యాయని సిద్దిపేట పోలీసు కమిషనర్ శివకుమార్ తెలిపారు. ఇదివరకే రూ.3 లక్షల చెక్కును అందించిందని తెలిపారు. మరో రూ.8 లక్షల చెక్కును ప్రభాకర్‌రెడ్డి భార్య రచనకు శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అందించినట్లు తెలిపారు. ప్రభాకర్‌రెడ్డి భార్యకు ఉద్యోగ కల్పనకు కలెక్టర్‌కు నివేదిక అందించామన్నారు. త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. ఏ సమస్య ఉన్న నేరుగా తనను కలువాలని ఎస్ఐ బంధువులకు సూచించారు.

బాల కార్మికులు కాదు.. బడి పిల్లలే..!

టేక్మాల్: టేక్మాల్ ఆదర్శ పాఠశాల స్థానిక ఉన్నత పాఠశాలలో కొనసాగుతుంది. గదుల కొరత వల్ల వచ్చిన ఫర్నీచర్‌ను ఓ గదిలో భద్రపర్చారు. టేక్మాల్ చౌరస్తా సమీపంలో ఆదర్శ పాఠశాలకు నూతన భవనం సిద్ధమవుతున్నది. బాలికలకు హాస్టల్ వసతి గృహ నిర్మాణం పూర్తయింది. ఈ నేపథ్యంలో తరగతుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుకూలంగా ఉండటంతో అందులోకి మారడానికి సన్నద్ధమయ్యారు. గతంలో వచ్చిన ఫర్నీచర్‌ను తరలించడానికి ట్రాక్టర్‌లో నింపారు. ఆ పై అదే ట్రాక్టర్‌పై కూర్చుని వెళ్లి నూతన భవనంలో చేర్చారు. ట్రాక్టర్‌పై వెళ్తున్న క్రమంలో పైన కూర్చున్న విద్యార్థులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే బాధ్యులెవరూ..? చదువుకోవాల్సిన విద్యార్థుల చేత ఇలా పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలకు ప్రభుత్వం ఇచ్చే నిధుల నుంచి వెచ్చించి కూలీలతో ఫర్నీచర్ తరలిస్తే బాగుండేదని, ఇలా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం తగదని వాపోతున్నారు.



ఫర్నీచర్ మోస్తున్న విద్యార్థులు



ట్రాక్టర్‌లో ఫర్నీచర్ నింపుకొని పైన కూర్చుని వస్తున్న విద్యార్థులు

సర్కారు పాఠశాలల్లో వెజ్ బిర్యానీ

మనోహరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు పోషకాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన మెనూను మార్చింది. దీంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వెజ్ బిర్యానీని అందించాలని ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నుంచి వెజ్ బిర్యానీ వడ్డించడం ప్రారంభించారు. మనోహరాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం మెనూ మార్చి విద్యార్థులకు వెజ్ బిర్యానీని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మనోహరాబాద్ జడ్పీహెచ్ఎస్‌లో వెజ్ బిర్యానీ వడ్డిస్తున్న ఉపాధ్యాయులు

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground expenses and maintenance	500	To Legacies 50%	1500
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

- **What are the merits and demerits of road transport?** This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions	4000	By Salaries	3000
To Entertainment receipts	2080	By Entertainment expenses	1600
	120		600
To Sale of old furniture		By General expenses	2000
			1400
		By Investments	600
(Book value : 200)	3000	By Printing	600
To Donations		By Furniture	
		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



వేములు సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

ntnews.com ntmedak.com

ఘనంగా డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి
- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

చిన్నశంకరంపేట/పాపన్నపేట: తెలంగాణ ఆడ బిడ్డగా గౌరవిస్తున్న ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం డిప్యూటీ స్పీకర్ జన్మదినం సందర్భంగా ఏడుపాయల దుర్గాభవానీ మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

చిన్నశంకరంపేటలో, రామాయంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండల టీఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారి వద్ద డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చేగుంట నుంచి చిన్నశంకరంపేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.



దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ దంపతులు

అనంతపద్మనాభస్వామి గుట్టపై నిర్వహించిన హోమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు, పేదలకు ఆమె దుప్పట్లు పంపిణీ చేశారు. రామాయంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, ఎంపీపీ కర్రె కృపావతి యాదగిరి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ పడాల సిద్దిరాంలు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు భాస్కర్, ఎంపీటీసీ శ్రీను, సర్పంచ్‌లు కుమార్‌గౌడ్, రంగారావు, సత్యనారాయణ, నాగరాజు, సిద్దాగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు లింగారెడ్డి, ప్రభాకర్, బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఏమ శ్రీను, సిద్దిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హవేళిఘణపూర్: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని సర్పంచ్‌లు, గ్రామాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల నాయకులు డిప్యూటీస్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పద్మాదేవేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి సర్పంచులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మికిష్టయ్య, మండల టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు సునీతసాయిలు, బ్రహ్మం, రేఖనాగేశ్వర్‌రావు, సాయిలు, పోచయ్య, పద్మరాజుతో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట: కేకును కట్ చేస్తున్న డిప్యూటీ స్పీకర్




చిన్నశంకరంపేట: హోమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్

మెదక్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్ నంబర్లు

మెదక్	9392037100
మెదక్‌మున్సిపాలిటీ	9440189965
మెదక్ కలెక్టరేట్	9490010025
మెదక్ రూరల్	9989936308
చిన్నశంకరంపేట	9959041961
హవేళిఘనపూర్	9542522093
పెద్ద శంకరంపేట	9441216720
పాపన్నపేట	9396411142
టేక్మాల్	9949504071
రేగోడ్	9949987965
అల్లాదుర్గం	9441647810



చిన్నశంకరంపేటః పూజలు నిర్వహిస్తూ..



చిన్నశంకరంపేట: చీరల పంపిణీ..



చిన్నశంకరంపేట: బైక్‌ర్యాలీ..



హవేళిఘణపూర్: డిప్యూటీ స్పీకర్‌కు కేక్ తినిపిస్తూ..

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

రేగోడ్ : విద్యను వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపై ప్రభుత్వం కఠినమైన చర్యలను తీసుకోవాలని మండల ఏబీవీపీ డిమాండ్ చేసింది. రేగోడ్‌లో శనివారం విద్యా సంస్థలకు వ్యతిరేకంగా ఏబీవీపీ నాయకులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తుల్జారాం మాట్లాడారు. విద్యార్థులపై చదువు ఒత్తిడిని పెంచి వారి జీవితాలను బలి తీసుకుంటున్న శ్రీచైతన్య, నారాయణ సంస్థల గుర్తింపును రద్దు చేయాలన్నారు. టీచర్లపై వేధింపులకు పాల్పడుతున్న పాఠశాలల నిర్వాహకులపై విచారణ జరిపించి తగిన చర్యలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల కో-కన్వీనర్ సల్మాన్, నాయకులు నరేందర్, ప్రవీన్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



గ్రామసభలో మాట్లాడుతున్న గ్రామకార్యదర్శి

రేగోడ్: అపరిశుభ్రతను పారద్రోలి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఆర్.ఇటిక్యాల సర్పంచ్ రాజేందర్‌పాటిల్, గ్రామకార్యదర్శి రాములు తెలిపారు. మండల పరిధిలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మురుగుకాలువలను శుభ్రం చేయడంతో పాటు పరిశుభ్రతను నెలకొల్పేందుకు చర్యలను చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ యువత అధ్యక్షుడు లక్ష్మణ్, శిక్షకుడు శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లకు ప్రాధాన్యమివ్వాలి

పెద్దశంకరంపేట: జాతీయ సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీశైలం, ప్రభాకర్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని టెంకటి, బుజ్రాన్ పల్లి గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో భాగంగా గ్రామంలోని కాశీనతగుట్ట సమీపంలో రహదారులు శుభ్రం చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.



మధ్యాహ్న భోజనం మరింత రుచికరం

పాఠశాలల్లో ప్రతి శనివారం వెజ్‌బిర్యానీ ❑ కొత్తమెనూ ప్రారంభించిన ఎంపీపీ

పెద్దశంకరంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం మరింత రుచికరంగా అందజేస్తుందని ఎంపీపీ రాయిని సంగమేశ్వర్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేట పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో వెజ్‌బిర్యానీ పథకం ప్రారంభం చేసి విద్యార్థినులకు స్వయంగా వడ్డించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో శనివారం వెజ్‌బిర్యానీ పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఎంఈవో మండలంలోని 45 పాఠశాలల్లో ప్రారంభం చేయాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలిచ్చారన్నారు. నూతన మెనూలో భాగంగా ప్రతీ శనివారం విద్యార్థులకు విజిటెబుల్ బిర్యానీ వండి అందించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విజయరామరాజు, ఎంపీటీసీలు విగ్రాం వేణుగోపాల్‌గౌడ్, సుభాశ్‌గౌడ్, ఎంఈవో పోచయ్య, మండలరైతు సమన్వయకర్త సురేశ్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు కె.వి రవిందర్, రామచంద్రాచారి, నాయకులు పున్నయ్య, ఉపాధ్యాయులు చక్రపాని, జనార్థన్, రామకృష్ణాగౌడ్, సునీత, సంగమేశ్వర్ ఉన్నారు.



విద్యార్థులకు వెజ్‌బిర్యానీ వడ్డిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

ఎంబీపూర్ జడ్పీహెచ్ఎస్‌లో..

మెదక్ రూరల్ : కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మెనులో కొంత మార్పులు చేసి కొత్త మెనూను రూపొందించారు. ఇందులో భాగంగా శనివారం మెదక్ మండలం మక్తభూపతిపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించారు. గతంలో వారంలో మూడు రోజులు ఇస్తున్న ఉడకబెట్టిన గుడ్లను కొనసాగిస్తూ పౌష్టికాహారం అందించే అన్ని రకాల కూరగాయలను మెనూలో చేర్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేశ్, మధ్యాహ్న భోజనం ఇన్‌చార్జి బి.యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ పెంజర్ల రాములు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఇక నుంచి ప్రతి శనివారం వెజ్ బిర్యానీ అందించనున్నారు.

ఎన్నారై సెల్‌కో-కన్వీనర్‌గా శ్రీమాన్

హవేళిఘణపూర్: టీపీసీసీ ఎన్నారై సెల్ ఆస్ట్రేలియా విక్టోరియా రాష్ట్ర కో-కన్వీనర్‌గా హవేళిఘణపూర్ మండలంలోనికొత్తపల్లికి చెందిన నాగులూరి శ్రీమాన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం ఆస్ట్రేలియాలో కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, టీపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ నియామక పత్రాన్ని శ్రీమాన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమాన్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా.వినోద్, టీపీసీసీ ఎన్నారై సెల్ ఆస్ట్రేలియా కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

కుర్మ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



పెద్దశంకరంపేట: మండల కుర్మ సంఘం మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కుర్మ సంఘం అధ్యక్షుడిగా నక్క రోశయ్య, గౌరవ అధ్యక్షుడిగా మల్గొండ శేఖర్, ప్రధాన కార్యదర్శులుగా కుర్మసాయిలు, వి. సాయిలు, ప్రచార కార్యదర్శిగా మల్లేశం, సహాయ కార్యదర్శిగా జానకంపల్లి బీరప్ప, సంయుక్త కార్యదర్శిగా శంకరయ్య, కోశాధికారిగా బేతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

టేక్మాల్: టేక్మాల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్టీయూ క్యాలెండర్ 2018 శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు రాజుపవార్, కార్యదర్శి సుభాశ్, గౌరవ అధ్యక్షుడు విరాజ్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సంఘం నాయకులు కాంతయ్య, సర్వన్, సమీనాబేగం, నర్సమ్మ, నీరజ ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మెదక్, నమస్తే తెలంగాణ: నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మెదక్ పట్టణంతో పాటు మెదక్ మండల పరిధిలోని శివాయిపల్లి, కొంటూర్ గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఏ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

టేక్మాల్: టేక్మాల్‌లో నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీధర్, శేషశయనారెడ్డి, కృష్ణ, యాదయ్యలు తెలిపారు. టేక్మాల్ ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు అప్పుడు విద్యాబోధన చేసిన గురువును సన్మానించడం, పూర్వ విద్యార్థుల జ్ఞాపకాలను గుర్తుచేసుకోనున్నట్లు చెప్పారు.

వందపడకల దవాఖానలో మెరుగైన వైద్యం

నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపై ఆరాతీసిన ఎంపీ

గజ్వేల్‌టౌన్: వంద పడకల దవాఖాన నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం వంద పడకల దవాఖాన నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే నియోజకవర్గ ప్రజలకు కొత్త దవాఖాన అందుబాటులోకి వస్తుందని అందుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చూస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ రావడం ఈ ప్రాంత వాసులకు మరింతగా వైద్యం అందుబాటులోకి వస్తుందని హైదరాబాద్‌కు వెళ్లే వారికి గజ్వేల్ దవాఖానలో డయాలసిస్ సెంటర్‌తో మేలు చేకూరుతుందన్నారు. దూర








ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేకుండా కొత్తగా నిర్మిస్తున్న వంద పడకల దవాఖానలో ప్రత్యేక వైద్యులను నియమించడంతో ఓపీ సేవలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో 50పడకల నుంచి 100పడకలకు దవాఖాన స్థాయి పెంచుకోవడం జరిగిందని కొత్త దవాఖాన నిర్మాణం పనులు కూడా పూర్తి కావస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత గర్భిణులను దృష్టిలో ఉంచుకొని హైరిస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఎంతో మంది ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరుగుతున్నట్లు తెలిపారు. పేదలకు ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెరిగిందని నేడు కార్పొరేట్ దవాఖానల్లో అందించే సదుపాయాలను ప్రభుత్వ దవాఖానలో ప్రభుత్వం కల్పించడం ప్రజలందరి అదృష్టంగా భావించాలన్నారు. గతంలో సర్కార్ దవాఖాన అంటే భయపడే ప్రజలకు నేడు సర్కార్ దవాఖానల పై ఎంతో విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, తూంకుంట సర్పంచ్ నర్సారెడ్డి, నగరపంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎంపీపీ చిన్నమల్లయ్య, వైస్ చైర్మన్ అరుణభూపాల్‌రెడ్డి,టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్,పార్టీ మండల అధ్యక్షుడు బెండ మధు, పార్టీ నాయకులు యాదవరెడ్డి, కృష్ణారెడ్డి, దేవేందర్, గోపాల్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సెక్రటరీ పరమేశ్వరచారి, కౌన్సెలర్లు బోస్,దాసు, నాయకులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ గౌడ్, గొడుగు స్వామి, సాజిద్, చారి, జక్కీ, ముత్యాలు, దయాకర్‌రెడ్డి, నిమ్మరమేశ్, రేగొండ, ఇస్తారి, షరీఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



విద్యాధర్ సింగ్ (ఫైల్)

మనోహరాబాద్:వ్యక్తి అదృశ్యమైన సంఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థానకు చెందిన విద్యాధర్ సింగ్ (55) మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామ శివారులో గల తారాచంద్ పరిశ్రమలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా విద్యాధర్ సింగ్ గత సంవత్సరం డిసెంబర్ 25 వ తేదీ నుంచి పరిశ్రమలో కనబడకపోవడంతో అతని అల్లుడు పవన్‌కుమార్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు



పరుశురాములు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

వెల్దుర్తి: వ్యవసాయ రంగ అభివృద్ధికి, సాగునీటిని అందించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. కొప్పులపల్లి గ్రామానికి చెందిన యువరైతు పాంబండ పరుశురాములు బోరు తవ్వకాల అప్పులు తీర్చలేక గత రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడగా వారి కుటుంబాన్ని శనివారం నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ వ్యవసాయరంగానికి అన్ని రకాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని రైతులు ఎవరు అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. సాగునీటిని అందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తుందన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన పరుశురాములుకు ఉన్న రెండు ఎకరాల్లో వ్యవసాయ సాగుకోసం రెండేళ్ల క్రితం నాలుగు బోర్లను తవ్వించగా చుక్కనీరు రాలేదని, కొద్ది రోజుల క్రితం మరో రెండు బోర్లను తవ్వించిన నీరు రాలేదన్నారు. దీంతో అప్పులు తీర్చే దారిలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న రెండు పడక గదుల ఇళ్లు మంజూరుతోపాటు, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. అలాగే చిన్నారులను గురుకుల పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ ఖర్చుల కోసం నాయకులు, గ్రామస్తులతో కలిసి బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి వెంకటేశం, నాయకులు సత్యనారాయణ, గ్రామస్తులు ఉన్నారు.

భారీగా గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



నిందితుడిని చూపుతున్న పోలీసులు

చేగుంట:అక్రమంగా నిలువ ఉంచిన 1950గుట్కాప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చేగుంట ఎస్ఐ కొనకంచి సత్యనారాయణ పేర్కొన్నారు. చేగుంటలోని పలుదుకాణాలపై శనివారం సాయంత్రం దాడులు నిర్వహించగా,మెదక్ రోడ్డులోని రైల్వేస్లీపర్‌లు తయారుచేసే కంపెనీలో ఉన్న కిరాణంషాపు యాజమాని లక్ష్మికాంతం అనే వ్యక్తి అక్రమంగా 1950 గుట్కా ప్యాకెట్‌లను నిలువ ఉంచగా వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నదే లక్ష్యం

చేగుంట : విద్యార్థులు ఉన్నత చదువులు చదువలన్నదే లక్ష్యం ఇండియాసంస్థ లక్ష్యమని ఆసంస్థ రాష్ట్రకార్యదర్శి అరవింద్ పేర్కొన్నారు. చేగుంటలోని ఆదర్శపాఠశాలలో శనివారం జిల్లాపరిషత్తు పాఠశాలలో, జిల్లాస్థాయి కాంపిటీషన్‌పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు,ఇంగ్లిషు పాఠ్యాంశాలపై నిర్వహించారు. ఈ కాంపిటీషన్ పోటీలలో ఇంగ్లిష్‌లో చేగుంట శ్రీకృష్ణవేణి పాఠశాలకు చెందిన శ్రీజ ప్రథమస్థానంలో,శ్రావణి రెండోస్థానంలో నిలువగా మూడో స్థానంలో ఆదర్శపాఠశాలకు చెందిన ప్రియాంక,తెలుగు పోటీలలో మక్కరాజ్‌పేట పాఠశాలకు చెందిన లక్ష్మారెడి మొదటి స్థానం,రెడ్డిపల్లికి చెందిన మానస రెండో స్థానంలో,చిన్నశంకరంపేట మండలం చందంపేట పాఠశాలకు చెందిన సతీశ్ మూడో స్థానంలో నిలిచారు. వీరు వచ్చే నెల 3వ తేదీన హైదరాబాద్ కొత్తపేట జగ్‌జీవన్ రావ్ భవన్‌లో జరిగే రాష్ట్రస్థాయిపోటీలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, శ్రీకృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ డి లింగమూర్తి,వివిధ పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు విజయకుమారి,చల్లా లక్ష్మణ్,మానసాతో పాటు వివిధపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

చిన్నశంకరంపేట: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి శనివారం ద్వారకా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మ్యాడం బాలకృష్ణ బియ్యం, నిత్యావసర సరుకులను అందించి తమ ఉదారతను చాటుకున్నారు. టి.మాందాపూర్‌కు చెందిన యాదమ్మ నివాస గుడిసెకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమై సర్వం కోల్పోయిన విషయం తెలిసిందే. విషయాన్ని తెలుసుకున్న ద్వారకా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలకృష్ణ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో సాయిరాం, సల్మాన్, బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితుల పక్షాన నిలబడినందుకే దాడి



సమావేశంలో మాట్లాడుతున్న టీమాస్‌ఫోరం జిల్లా నాయకులు

పెద్దశంకరంపేట : దళితుల పక్షాన నిలబడినందుకే సంగమేశ్వర్‌పై దాడి జరిగిందని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎ మల్లేశం అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయా దళిత సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో కమలాపురం కేసులో దళితులపై దాడిచేసినందుకు వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం మరోసారి దాడి చేశారన్నారు. పోలీసులు విచారణ జరిపి కేసు నమోదు తక్షణమే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలన్నారు. సామాజిక న్యాయం కోసమే టీమాస్ ఫోరం ఏర్పాటయిందన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తుకారం, దళిత సంఘాల నాయకులు నీరుడి విజయ్, దుర్గయ్య, సాయి లు, బంజారాబేరి నాయకులు విఠల్ నాయక్, విద్యార్థి సంఘం నాయకులు అరుణ్, హమాలీ సంఘం నాయకులు సాయిలు, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



వెలిముద్రల యంత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

చేగుంట: పెన్షనర్ల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చేగుంట ఎంపీడీవో అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మక్కరాజిపేట పోస్టుఆఫీసులో గత ఐదు రోజులుగా వెలిముద్రల యంత్రాలకు సిగ్నల్స్ రాక పోవడంతో పెన్షనర్లు ఇబ్బందులు పడ్డారు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లగా ఎంపీడీవో అనిల్‌కుమార్ సంబంధిత జిల్లా అధికారి డీపీఎం జాన్‌కెనడి,ఏపీఎం రాజాశేఖర్‌తో మాట్లాడి 4 మిషన్ల ద్వారా సమస్యను తీర్చడంతో పలువురు పెన్షన్‌దారులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులోఎంపీడీవో అనిల్‌కుమార్‌తో పాటు జిల్లా డీపీఎం జాన్‌కెనడి,ఏపీఎం రాజశేఖర్ చేగుంట ఏపీఎం లక్ష్మీనర్సమ్మ,పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్,రవీందర్,సర్పంచ్ కవితరెడ్యాలు ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ : స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో మెదక్ మున్సిపాలిటీకి మంచి ర్యాంకు తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా రాందాస్ చౌరస్తాలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు మెదక్ పట్టణంలోని ఆయా కాలనీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీని కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నుంచి మెదక్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌ను కార్యక్రమానికి ప్రతినిధుల బృందం వస్తున్నారని, వారికి పట్టణ ప్రజలు సహకరించాలని సూచించారు. మహిళలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెదక్ మున్సిపాలిటీకి మంచి ర్యాంకు వచ్చేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకున్నారని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కమిషనర్ పీవీవీడీ ప్రసాద్‌రావు, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీది కృష్ణాగౌడ్, మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బాలమణి

రామాయంపేట : గ్రామసేవకుడిని చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు.శనివారం రామాయంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారికి వినతిపత్రం సమర్పించారు. దుండగులను శిక్షించకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను కొనసాగిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బైరం శ్రీనివాస్,భారతీయ జనతా పార్టీ నాయకులు బక్కయ్యగారి నర్సింహులు, శంకర్‌గౌడ్ తదితరులున్నారు.

11న 'పేట' సర్వసభ్య సమావేశం

రామాయంపేట : ఈనెల 11వ తేదీన రామాయంపేట మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుంధతి పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డితో పాటు పీఏసీఎస్ కోనాపూర్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, రామాయంపేట ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి,జడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి,వైస్ ఎంపీపీ పల్లె జితేందర్‌గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు.



పాఠశాల అధ్యాపక బృందం


కబడ్డీ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థినులు


జిల్లాస్థాయి పరుగు పందెంలో ద్వితీయ బహుమతి అందుకుంటున్న మౌనిక(ఎడమ నుంచి 3వ అమ్మాయి)(ఫైల్)

బ్రాహ్మణపల్లి పాఠశాల భళా..



- క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు
- జాతీయ స్థాయికి అరుణ్, రమ్యల ఎంపిక
- కబడ్డీలో బాలికల ప్రతిభ అద్భుతం
- రాష్ట్ర, జిల్లాస్థాయిలో గెలుపు
- జాతీయస్థాయిలో రాణిస్తామని విద్యార్థుల ధీమా

నర్సాపూర్ రూరల్ : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను చూపుతున్నారు మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఈ పాఠశాలలో 322 మంది విద్యార్థులు, 15 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు సత్తిగొండ ప్రోత్సాహంతో పీఈటీ శేఖర్ విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్నారు. ప్రతి నిత్యం కబడ్డీ, ఖోఖో, రగ్బీ, వాలీబాల్, పరుగు పందెం వంటి క్రీడలను సాధన చేయిస్తున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అండగా ఆర్థికంగా వెనుకడుగు వేయకుండా పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు తీసుకెళ్తున్నారు. బాలికలు కబడ్డీలో అదరహో.. అనిపిస్తున్నారు. వేసవి సెలవుల్లో సైతం ఉదయం, సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు కబడ్డీ ప్రాక్టీస్ చేస్తున్నారు. 2016 డిసెంబర్‌లో పాపన్నపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. 2015-16లో మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ మైదానంలో రమ్య, అశ్విని జిల్లాస్థాయి ప్రతిభను చూపడంతో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్17 63వ రాష్ట్రస్థాయి అండర్-19 కబడ్డీ పోటీల్లో పాల్గొన్న రమ్య ప్రతిభను మెచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. చేగుంటలో ఎస్‌జీఎఫ్-17 ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రగ్బీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుప్రజ, అశ్విని, అరుణ్, మౌనిక, లక్ష్మీనర్సయ్యలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి అండర్-19 రగ్బీ క్రీడల్లో సత్తా చాటిన అరుణ్ జాతీయస్థాయికి ఎంపికయ్యారు. రమ్య, అరుణ్ జాతీయస్థాయిలో స్థానం సంపాదించి పాఠశాలకు కీర్తిని తెచ్చారు. సెప్టెంబర్ 17న అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో మౌనిక ద్వితీయ స్థానంలో గెలుపొందింది. త్వరలోనే జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో అరుణ్, రమ్య విజయం సాధించి పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

విద్యార్థులకు పూర్తి సహకారం



క్రీడా పరంగా విద్యార్థులకు నా వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుంది. మా విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. మా పాఠశాలకు క్రీడా మైదానం లేక ఇతరుల స్థలాన్ని వాడుకుంటున్నాం.

– సత్తిగొండ, ప్రధానోపాధ్యాయులు

క్రీడలతో భవిష్యత్తు...



క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు చాలా ఉన్నాయి. శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం. బాలికలు అధైర్యపడొద్దు, సాధిస్తామనే తపన ఉంటే ఏదైనా సాధ్యమే.

– శేఖర్, పీఈటీ

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే...



ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే రగ్బీ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికయ్యాను. రగ్బీ ఆటకు సరిపడ మైదానం మా పాఠశాలలో లేకపోయినా మా పీఈటీ సారు ఉన్న కొద్ది స్థలంలోనే శిక్షణ ఇచ్చారు. పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తా.

–అరుణ్, విద్యార్థి

శిక్షణ బాగుంది...



ప్రధానోపాధ్యాయుల ప్రోత్సాహంతో పీఈటీ సారు శిక్షణ బాగా ఇస్తున్నారు. పరుగు పందెం అంటే నాకు చాలా ఇష్టం. ఆటలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో రాణించడమే నా లక్ష్యం.

–మౌనిక, విద్యార్థిని

జాతీయస్థాయిలో రాణిస్తా...



పట్టుదలతో ఆటల్లో రాణించి పాఠశాల కీర్తిని జాతీయస్థాయిలో నిలబెట్టాలని ఉంది. క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తా. కబడ్డీలో నాకు మంచి పట్టు ఉంది. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది.

– అశ్విని, విద్యార్థిని

స్వప్నం.. సాకారం


రెండు జిల్లాల సరిహద్దులో పూర్తైన వంతెన

- రెండు జిల్లాల మధ్యన వంతెన పూర్తి
- నాబార్డు నిధులు రూ.1కోటి 40 లక్షలతో నిర్మాణం
- దశాబ్దాల సమస్యకు పరిష్కారం
- డిప్యూటీ స్పీకర్ కృషికి ప్రజల హర్షం
- రోడ్ల నిర్మాణాలు పూర్తయితే మరింత అభివృద్ధి
- రాష్ట్ర సర్కారుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఇరు జిల్లాల ప్రజలు

రామాయంపేట : రెండు జిల్లాల చిరకాల సమస్యకు తెలంగాణ సర్కార్ పరిష్కారం చూపింది. దశాబ్దాల కాలంగా ఇరు జిల్లాల మధ్యన వంతెన లేక నానా ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాల ప్రజలకు నరకమే... ఎటు చూసినా జలమే... రోడ్డు అసలే కనబడదు... గత ప్రభుత్వాలకు పలుమార్లు విన్నవించినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. రాష్ట్రం ఆవిర్భవించాక అభివృద్ధి పరుగులు పెడుతున్నది. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. డిప్యూటీ స్పీకర్ ప్రత్యేక కృషితో జిల్లాలోని అభివృద్ధి పనులు వడివడిగా సాగుతున్నాయి. రామాయంపేట మండలంలోని నస్కల్ నుంచి కిలోమీటర్ దూరంలో నూతనంగా ఏర్పడిన కామారెడ్డి జిల్లా ఉంది. అయితే మెదక్, కామారెడ్డి రెండు జిల్లాల ప్రధాన సమస్య వంతెన నిర్మాణం. వంతెనను నిర్మించాలని నస్కల్ గ్రామస్తులు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన డిప్యూటీ స్పీకర్ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి నాబార్డు నిధుల నుంచి రూ.1కోటి 40లక్షలు మంజూరయ్యేలా కృషి చేశారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న డిప్యూటీ స్పీకర్ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయించారు. దీంతో ఇరు గ్రామాల సమస్య తీరింది. ఈ రెండు గ్రామాల ప్రజలే కాకుండా సుమారు 20 గ్రామాలకు వంతెన ఉపయోగకరంగా మారింది. గతంలో నస్కల్, తుజాల్‌పూర్ గ్రామాలకు చెందిన ఎంతో మంది రైతులు వాగు దాటుతూ మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. వంతెన నిర్మాణం పూర్తి కావడంతో మెదక్ జిల్లా నస్కల్, కామారెడ్డి జిల్లా తుజాల్‌పూర్ ఇరు గ్రామాల ప్రజలు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మా చిరకాల స్వప్నం సాకారమైందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణంతో బాటు ఎటు కిలోమీటర్ దూరంలో రోడ్డును నిర్మించాలని కోరుతున్నారు.

డిప్యూటీ స్పీకర్‌కు కృతజ్ఞతలు...



ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వంతెన నిర్మాణానికి కృషి చేసిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. వంతెన లేక దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడ్డాం. గత ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ సర్కార్‌కు తామంతా వెన్నంటి ఉంటాం.

– అనితాసుధాకర్‌రెడ్డి, నస్కల్ మాజీ సర్పంచ్

చాలా ఇబ్బందులు పడ్డాం...



వంతెన లేక ఇబ్బందులు పడ్డాం. వాగు దాటలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకునే వాళ్లం. ఏ పనికి వెళ్లాలన్నా వాగుదాటి తుపాల్‌పూర్ గ్రామానికి వెళ్లాలి. ఆ గ్రామానికి వెళ్లాలంటే వాగును దాటాలి. వర్షాకాంలో తమ పొలాల వద్దకు వెళ్లే వాళ్లం కాదు. వాగులో నీళ్లు పారినన్ని రోజులు వ్యవసాయ పనులకు పోయేదిలేదు. వంతెన నిర్మాణం పూర్తి కావడం చాలా సంతోషంగా ఉంది.

– నగేష్ యాదవ్ నస్కల్ గ్రామస్తుడు

ఇప్పుడు ధైర్యంగా ఉంది...



ఇదివరకు వాగు దాటలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకునేవాళ్లం. వంతెన నిర్మాణంలో ఎంతో ధైర్యంగా ఉంది. ప్రమాదాలు జరిగే అవకాశాలు లేవు. వంతెన నిర్మాణానికి కృషి చేసిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి ఇరు గ్రామాల ప్రజలు రుణపడి ఉంటాం. ఆమె పట్టుదల, కృషితో తమ చిరకాల స్వప్నం సాకారమయ్యింది.

– కోటగిరి పరశురాములు, తుజాల్‌పూర్ గ్రామ వాసి







డిప్యూటీ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ చందనదీప్తి, ఇంగ్లిష్ 21 అక్షరాలతో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ స్పీకర్, కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు

అంబరాన్నంటిన.. అభిమానం

సంబురంగా డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు...మెదక్‌లో రక్తదాన శిబిరం



మున్సిపల్‌లో డిప్యూటీ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్, వైస్‌చైర్మన్,కౌన్సిలర్లు



డిప్యూటీ స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ నాగేష్



డిప్యూటీ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మెదక్ ఆర్డీవో నగేష్



రక్తదానం చేస్తున్న టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి

మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ/ మెదక్, నమస్తే తెలంగాణ/ మెదక్ మున్సిపాలిటీ/ మెదక్ రూరల్ : ఆడ బిడ్డగా తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించారని, మెదక్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడించారు. జిల్లా కేంద్రంలో జరిగిన తన జన్మదిన వేడుకల్లో పాల్గొని పలు చోట్ల కేకులు కోసి సంబురాల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పండుగలా డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ చేశారు. మెదక్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం డిప్యూటీ స్పీకర్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చిన్నశంకరంపేటలో పార్టీ నాయకులు, కార్తకర్తలు బైక్ ర్యాలీ అనంతరం పద్మనాభుని గుట్టపై హోమం నిర్వహించారు. హోమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద అరునార్తి వెంకటరమణ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆమె కేక్ కట్ చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే... సీఎం కేసీఆర్ తనకు రాజకీయ జన్మనిచ్చారన్నారు. తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించి మెతుకు సీమ ఆడ బిడ్డగా ఆదరించారన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. మెదక్ ప్రజల చిరకాల వాంఛ, మెదక్ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేసుకున్నామన్నారు. చిన్నశంకరంపేట, మెదక్, హవేళిఘణపూర్, పాపన్నపేట, రామాయంపేటలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జిల్లా కేంద్రం మెదక్‌లో...

డిప్యూటీ స్పీకర్, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాదవరెడ్డిగారి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మునుపెన్నడూ లేని విధంగా శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా కేంద్రం మెదక్‌లోని క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు కేక్ కోసి పార్టీ కార్తకర్తలు, నాయకులు, అధికారులు, పలు యువజన సంఘాలు, కుల సంఘాలు, అధికారులు, సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. క్యాంప్ కార్యాలయ ఆవరణలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శివదయాల్, శేఖర్ తదితరుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 70 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్‌లు రక్తదాన శిబిరానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్పీ చందన దీప్తి డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిషప్ బంగ్లాలో బిషప్ సాల్మాన్‌రాజ్ ఆధ్వర్యంలో ఆయన సతీమణి వజ్రమ్మ డిప్యూటీ స్పీకర్‌చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ నగేష్, డీఆర్వో రాములు, ఆర్డీవో మెంచు నగేష్, ఇరిగేషన్ ఈఈ ఏసయ్య, డీఈ శివనాగరాజు, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్‌రావు, డీఈ జగదీశ్వర్‌లతో పాటు పరుశురాం నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు శ్యాంరావు, దొంత నరేందర్, భూపాల్‌రెడ్డి, జెల్ల సుధాకర్, బట్టి రమేశ్, సువర్ణ తదితరులు డిప్యూటీ స్పీకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్‌కు కేకును తినిపించారు. జడ్పీటీసీ లావణ్యరెడ్డి, ఎంపీపీ లక్ష్మీకిష్టయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు అంజాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జయరాంరెడ్డి, కిష్టయ్య తదితరులు డిప్యూటీ స్పీకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మెదక్ మున్సిపాలిటీలో...

మెదక్ మున్సిపాలిటీలో చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్లు అరునార్తి వెంకటరమణ, సలాం, అనిల్‌కుమార్, ఐతారం నర్సింలు, ఆర్‌కె.శ్రీనివాస్, ఆరేళ్ల గాయత్రి, చంద్రకళ, విజయలక్ష్మి, జెల్ల గాయత్రి, గడ్డమీది యశోధ, ఏనుగుల యశోధ, సులోచన ప్రభురెడ్డి, దొంతి లక్ష్మి, కోప్షన్ సభ్యులు మందుగుల గంగాధర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాధిక్ తదితరులు ఉన్నారు.


హమాలీలకు బట్టల పంపిణీ...

మార్కెట్ కమిటీ కార్యాలయంలో మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిచే కేకును కట్ చేయించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీలకు డిప్యూటీ స్పీకర్ దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి నర్సింలు తదితరులు పాల్గొన్నారు. రాందాస్ చౌరస్తాలో ఆరో వార్డు కౌన్సిలర్ అరునార్తి వెంకటరమణ ఆధ్వర్యంలో హ్యాపీ బర్త్‌డే పద్మక్క అని 26 అక్షరాల కేకును ఏర్పాటు చేశారు. టీఎంయూ రీజినల్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్ డిపో ప్రాంగణంలో కేక్‌ను కట్ చేశారు. పాత బస్టాండ్ వద్ద మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముజీబ్, పూలు, పండ్ల వ్యాపారుల ఆధ్వర్యంలో బాజా భజంత్రీల మధ్య డిప్యూటీ స్పీకర్ కేక్ కట్ చేశారు. ఆటో నగర్‌లో హీరాహోండా షోరూం ఆధ్వర్యంలో, డాన్ బాస్కో పాఠశాలలో, చంద్రభవన్, బావర్చి హోటల్స్ ఆధ్వర్యంలో, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రామాలయం పూజారి బాష్యం మదుసూధనాచారి, వైద్య శ్రీనివాసం, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో డిప్యూటీ స్పీకర్‌కు ఆశీర్వాదం అందించారు. జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ దొంతి చంద్రాగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

వందమంది మహిళలకు చీరల పంపిణీ...

చంద్రభవన్ హోటల్ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసిన అనంతరం సుమారు 100 మందికి డిప్యూటీ స్పీకర్ చీరలు పంపిణీ చేశారు. రాగి చంద్రశేఖర్, వెంకటేశం, రమేశ్, చక్రపాణిలు సతీసమేతంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

- చిన్నశంకరంపేటలో హోమం..
- ఏడుపాయల దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు
- మెదక్ మున్సిపల్‌లో చైర్మన్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, సన్మానం
- హమాలీలకు బట్టల పంపిణీ
- మెదక్ క్యాంప్ కార్యాలయంలో కేక్ కోసిన డిప్యూటీ స్పీకర్ దంపతులు
- 70 మంది కార్యకర్తలు, నాయకుల రక్తదానం
- రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త సేకరణ
- ఎస్పీ, జేసీ, టీఎన్జీవోలు, పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల, టీఎంయూ ఆధ్వర్యంలో జన్మదిన సంబురాలు
- జిల్లా ప్రజలు ఆడబిడ్డగా ఆదరించారు..
- జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తా
- రాజకీయ జన్మనిచ్చింది సీఎం కేసీఆర్..
- వేడుకల్లో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



రక్తదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్




హమాలీలకు బట్టలు పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్



మహిళకు కేక్ తినిపిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ | **సంధ్య** 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC **మహాలక్ష్మి** 70 ఎంఎం - కొత్తపేట్ | **శాంతి** 70 ఎంఎం - నారాయణగూడ | SVC **మహాలక్ష్మి** 35 ఎంఎం - కొత్తపేట్

SVC **సంగీత** - ఆర్.సి.పురం | SVC **ఈశ్వర్** - అత్తాపూర్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ -పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
- ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
- ASIAN RADHIKA రాధిక- కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
- ASIAN SHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- TIVOLI టివోలి - సికింద్రాబాద్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- అంజలి - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున - కూకట్‌పల్లి
- శివపార్వతి - కూకట్‌పల్లి
- అర్జున్ - కూకట్‌పల్లి
- విశ్వనాథ్ - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
- మెగా - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజ - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర - కర్మన్‌ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్‌పేట్
- శ్రీరమణ 70 - అంబర్‌పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్‌పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
- రుక్మిణి - పటాన్‌చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్‌పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్‌నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్‌కేసర్
- జ్యోతి - ఐడిఏ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలెక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఘనంగా చాముండేశ్వరీ వార్షికోత్సవాలు



అమ్మవారి అభిషేకానికి క్యూలో ఉన్న భక్తులు



మంజీరా నది నుంచి కొత్త కుండలో నీళ్లు తెస్తున్న భక్తులు



అమ్మవారికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

చిలిపిచెడ్: చిట్కుల్ గ్రామ శివారులో గల మంజీరా నది తీరాన వెలసిన చాముండేశ్వరీ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ప్రారంభమైన 35వ వార్షికోత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకుడు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో వేద పడితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కొత్త కుండలో ఉదయాన్నే 10 గంటలకు మంజీరా నది నుంచి నీళ్లు తెచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. తడి బట్టలతో శక్తి కొలది ప్రదక్షిణలు చేశారు. జిల్లా నుంచే కాకుండా పక్క జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మొదటి రోజు ఉదయం అమ్మవారికి సంపూర్ణ మహాబలాభిషేకం, గణపతి పూజ, స్వస్తిహవచనం, అఖండ దీపారాధన, కలుశస్థావన, వనదుర్గా, భువనేశ్వరీ, మహాబలా, మహాకుండలిని అన్నపూర్ణ, కాలశక్తి తదితర పూజలు చేశారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు మహాచండీహవనం, మహాపూజ, నివేదన, హారతి, తీర్థప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు భారీగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో చాముండేశ్వరీ సేవా సమితి, శక్తి మండల సభ్యుడు నారాయణరెడ్డి, చిట్కుల్ సర్పంచ్ సాయమ్మబాలయ్య, ఎంపీటీసీ శేఖమ్మనారాగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

ఏడుపాయల రోడ్డు కోసం సర్వే



కొల్చారం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయలకు రోడ్డు కోసం కొల్చారం మండలం పోతంశెట్‌పల్లి చౌరస్తా గుండా శనివారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ఏడుపాయలకు వెళ్లేందుకు రూ.22 కోట్లతో బ్రిడ్జి పనులు సాగుతుండగా, బ్రిడ్జిపైకి వెళ్లేందుకు రోడ్డు అవసరం. పాత రోడ్డు వంకరటింకర్లుగా ఉండడంతో ఇంజినీరింగ్ అధికారుల ఆదేశాల మేరకు రెండు రోజులుగా మార్కింగ్ ఇచ్చారు. శనివారం మండల సర్వేయర్ మొగులయ్య, వీఆర్వో భూమేశ్ క్షేత్రస్థాయిలో ఏయే సర్వే నంబర్ల గుండా ఎంత మేర భూమి రోడ్డుకు అవసరమనే విషయమై సర్వే నిర్వహించారు. ఇందులో పట్టాభూమి, ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమి వివరాలు నమోదు చేసి ప్రభుత్వ పరిహారం కోసం ప్రతిపాదనలు పంపనున్నారు.

డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు



డిప్యూటీస్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీపీ హరికృష్ణ, చంద్రాగౌడ్

శివ్వంపేట: రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శనివారం మెదక్ పట్టణంలో ఘణంగా జరిగాయి. వేడుకలకు శివ్వంపేట ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి జన్మదినోత్సవ వేడుకల్లో భాగస్తులయ్యారు. ఈ సంధర్బంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చెంద్రాగౌడ్, ఎంపీపీ హరికృష్ణ నేతృత్వంలో వెళ్ళిన నాయకుల బృందం పద్మాదేవేందర్ రెడ్డిని కలిసి పూలమలలు, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ తర్వాత పీఎసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, రత్నాపూర్ ఎంపీటీసి మన్సూర్, పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, పీఏపీఎస్ డైరెక్టర్ నాగేశ్వర్ రావు, నాయకులు వెంకట్‌రెడ్డి, మన్నె నర్సింలు, అంజయ్యచారి, తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి

కౌడిపల్లి: ఉమ్మడి మండలంలోని గ్రామాలను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దాలని ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం కౌడిపల్లిలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాప్రతినిధుల సహకారంతో వంద శాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. డంపింగ్ యార్డులతో పాటు వైకుంఠధామాలను సైతం నిర్మించేందుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ సీఐ బదిలీ

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: నర్సాపూర్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ సీఐ తిరుపతిరాజు బదిలీపై వెళ్లారు. ఆయన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో 2 సంవత్సరాలు విధులు నిర్వహించారు. బదిలీపై సిద్దిపేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ వన్‌టౌన్ ఎస్‌ఐగా పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌కు సీఐగా పదోన్నతిపై రానున్నారు.

చాకరిమెట్లలో భక్తుల పూజలు

శివ్వంపేట: చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులో వెలసిన చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయాన్ని శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆంజనేయస్వామికి అభిషేకం, అర్చన, మన్యసూక్తి, పారాయణం, ఆకు పూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దంపతులు భారీగా వ్రతాలు ఆచరించారు. ఆలయ పరిసరాల్లో వంటావార్పు చేపట్టి సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు. దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈవో సార శ్రీనివాస్, అర్చకులు ఆంజనేయశర్మ, దేవదత్తు, దేవీప్రసాద్, రాజుప్రభు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తప్పులను సరిచేయాలి

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: ఈనెల 20 లోపు భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా తప్పులను సరి చేయాలని నర్సాపూర్ తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి అన్నారు. శనివారం తన కార్యాలయంలో మండల వీఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి, రెండో విడుతలో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి ఎటువంటి పొరపాట్లు లేకుండా సరిచేయాలని సూచించారు. నర్సాపూర్ మండలంలో భూ రికార్డుల దరఖాస్తులను పరిశీలనకు మెదక్ ఆర్డీవో నగేష్‌ను నియమించినట్లు చెప్పారు. త్వరలోనే రైతులకు నూతన పాస్ పుస్తకాల పంపిణీ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పెంటయ్య, వీఆర్‌వోలు గణేశ్, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి

బాల్య వివాహాలను.. రూపుమాపాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ వెంకటరాజుగౌడ్

నర్సాపూర్ రూరల్: బాల్య వివాహాలు జరుగకుండా అరికట్టాలని ఎస్‌ఐ వెంకటరాజుగౌడ్ పేర్కొన్నారు. పెద్దచింతకుంట గ్రామం పరిధి పాప్యాతండాలో గ్రామస్తులు, విద్యార్థులకు శనివారం ఎస్‌ఐ వెంకటరాజుగౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వెంకటరాజు గౌడ్ మాట్లాడుతూ బడీడు పిల్లలను పనికి పంపకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. ఉన్నత చదువులు చదివితే భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపరాదని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని చాటాలి

నర్సాపూర్, నమస్తే తెలంగాణ: క్రీడాకారులు గెలుపోటములు పక్కన పెట్టి క్రీడాస్ఫూర్తిని చాటాలని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్పోర్ట్స్‌డేను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఓటమి చెందిన క్రీడాకారులు నిరాశ చెందకుండా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, చెస్, క్యారమ్స్ తదితర పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీల్, నాగరాజు, వీరాంజనేయులు, కళింగరెడ్డి, శ్రీహరి, పాండునాయక్, రాజేశ్వర్, రూప, ప్రీతి, మానస, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

స్థల కేటాయింపునకు వినతి

కౌడిపల్లి: పద్మశాలి భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని మండల పద్మశాలిలు ఎంపీపీ పద్మానర్సింహారెడ్డికి విజ్ఞప్తి చేశారు. శనివారం కౌడిపల్లిలోని ఎంపీపీ కార్యాలయంలో పద్మశాలిలు ఎంపీపీని కలిశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సహకారంతో కౌడిపల్లిలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తిరుమల్లేశ్, ప్రభాకర్, దుర్గయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న పద్మశాలిలు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివే - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్


ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక- కాప్రా
టివోళి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C
ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN RADHIKA MOVIEPLEX రాధిక - కాప్రా	ASIAN CINEMAS ATTAPUR M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA CINEPLEX శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	INOX LIVE THE MOVIE BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్	MULTIPLEX VIJAYA LAKSHMI L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి	INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్	Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్	PVR CINEMAS పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి	T2 Multiplex తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి	PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి	ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్	ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
			GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్	అంబ - మెహదీపట్నం	సెన్సేషన్ ఇన్ఫోమ్నియా - ఖైరతాబాద్
రంగ - జీడిమెట్ల	శ్రీదేవి - ఆర్.సి.పురం	ఆరాధన - తార్నాక	SVC మహాలక్ష్మి - కొత్తపేట్
విమల్ - బాలానగర్	రాజ్యలక్ష్మి - ఉప్పల్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	కుమార్ 70- కాచిగూడ
	సంతోష్ 70- అబిడ్స్	మెట్రో - బహదూర్‌పుర	రుక్మిణి - పటాన్‌చెరు
విష్ణు - వనస్థలిపురం	శివరంజని - ఇస్నాపూర్	శ్రీ సాయిపూజ - సూరారం	లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS GLOBAL CINEMAS LLP

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్ - 9985099418
2. రామాయంపేట - 9440020503
3. చేగుంట - 7730058500
4. వెల్దుర్తి - 9908558556
5. రామాయంపేటరూరల్ - 9440952406
6. మనోహరాబాద్ - 9010734002

ఘనంగా డిప్యూటీ స్పీకర్ జన్మదినం

శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వేదబ్రాహ్మణులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: శాసన సభ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డికి రాష్ట్ర ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డిలు ఆమె నివాసంలో కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ లోని ఆమె క్యాంపు కార్యాలయంలో తూప్రాన్ మండల టీఆర్‌ఎస్వీ నాయకులు బుద్ద అంజిలతో పాటు తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గేటు వద్ద జన్మదిన వేడుకలు

తూప్రాన్ టోల్ గేటు వద్ద డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీఆర్‌ఎస్‌కేవీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఆమె మాట్లాడుతూ తన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోల్‌గేట్ మేనేజర్ చౌదరి, కార్మికులు బాల్‌రాజు, సతీశ్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, లక్ష్మణ్, పవన్, ప్రకాశ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాయంపేట: తన జీవితకాలం ప్రజాసేవకే అంకితమవుతా తనను ఆదరించి అక్కున చేర్చుకున్న రామాయంపేట ప్రజలను జీవితాంతం మరిచిపోను అని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు.శనివారం తన పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ స్పీకర్ దంపతులను వేదబ్రాహ్మణులు అయ్యప్ప ఆలయానికి రాత్రి పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించారు. ఆలయంలోని వేదపండితులు వేదమంత్రాలు చదువుతూ పూజా కార్యక్రమాలను చేపట్టారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నానన్నారు. అనంతరం జితేందర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, జడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి, మార్కెట్‌కమిటీ చైర్మన్ గంగా నరేందర్,వైస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి,పుట్టి యాదగిరి, సరాఫ్ యాదగిరి,దేమె యాదగిరి, సర్పంచ్ పాతూరి ప్రభావతి ఉన్నారు.

నిజాంపేటలో

రామాయంపేట,నిజాంపేట మండలాల్లో డి ప్యూటీ స్పీకర్ జన్మదిన ఉత్సవాలను టీఆర్‌ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి,పల్లె జితేందర్‌గౌడ్, సర్పంచ్,ఎం పీటీసీలు వెంకటస్వామి, తిర్మల్‌గౌడ్,సంగు స్వామి, జలంధర్, ఆకుల బాలయ్య, మహేశ్, భాస్కర్ రావు,చంద్రం,బిజ్జ సంపత్, కిష్టారెడ్డి, అబ్దుల్ అజీజ్, గోపరి నర్సింహులు, దేమె యాదగిరి,వడ్ల శ్రీనివాస్,అశోక్ గుప్త, నాగరాజు,యాదగిరి అంజాగౌడ్, రాజయ్య, స్వామిగౌడ్ ఉన్నారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి: రాష్ట్ర శాసనసభ తొలి ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మెదక్ లోని క్యాంపు కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు సునీతాప్రతాప్ రెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. వారు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు.

శివాలయంలో పూజలు

రామాయంపేటరూరల్: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అక్కన్నపేట శివాలయంలో టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిట్టిమల్లి నరేందర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి యాదగిరి, పోలీస్ దేవేందర్, పనీకర్, వెల్ముల శ్రీనివాస్,రాగి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడియారం నుంచి బైకుల ర్యాలీ

చేగుంట: డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను చేగుంటలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేగుట, నార్సింగి, చిన్నశంకరంపేట మండలాలకు చెందిన టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బైక్‌ర్యాలీ నిర్వహించారు.



తూప్రాన్ టోల్ గేట్ వద్ద కేక్‌కట్ చేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి



వెల్దుర్తి: ఎంపీపీ దంపతులు



కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుతున్న డిప్యూటీ స్పీకర్



చేగుంట: శేరిపల్లి కార్యకర్తలతో



తూప్రాన్ నాయకులు



నూతన భవనాలను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్

డబ్బులను నిర్లక్ష్యం చేయొద్దు



బాధితుడికి అందజేస్తున్న ఎస్‌ఐ మహేందర్

రామాయంపేట: ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించి డబ్బులను పోగొట్టుకోవద్దని రామాయంపేట ఎస్‌ఐ మహేందర్ పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఏటీఎం వద్ద డబ్బులు పర్సు పోగొట్టుకున్న విజయారావుకు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ డబ్బులు అందజేశారు.అనంతరం ఎస్‌ఐ విలేకరులతో మాట్లాడుతూ కానిస్టేబుల్‌కు దొరికింది కాబట్టి భద్రంగా ఉంచాం. మరోవ్యక్తి చేతులోకి వెళ్తే పర్సులో ఉన్న 13వేల రూపాయలు దక్కేవి కాదన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా రామచంద్రారెడ్డి



రామాయంపేట: టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా రామచంద్రారెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కామని రమేశ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె రామచంద్రం తెలిపారు. శనివారం రామచంద్రారెడ్డికి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

'పూర్వ' సమ్మేళనానికి ఎస్‌ఐకి ఆహ్వానం



ఎస్‌ఐకి ఆహ్వాన పత్రిని అందజేస్తున్న మదర్సా నిర్వాహకులు

రామాయంపేట: శనివారం నిజాంపేట మదర్సాకు చెందిన నిర్వాహకుడు అబ్దుల్ అన్వర్ జనాబ్, రామాయంపేట కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్‌లు కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ ఆంజనేయులుకు 14న జరిగే పూర్వవిద్యార్థుల సమ్మేళనంకు రావాలని ఆహ్వాన పత్రిని అందజేశారు.

సాయిలు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



ఆర్డీవో మధుకు మెమోరాండం సమర్పిస్తున్న దృశ్యం

తూప్రాన్, నమస్తేతెలంగాణ: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో వీఆర్‌ఏ సాయిలు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని రెవెన్యూ సహకారుల సంఘం నాయకులు శనివారం ఆర్డీవో మధుకు మెమోరాండం సమర్పించారు. మృతుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని లేఖలో కోరారు. ఆర్డీవోను కలిసిన వారిలో తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, వీఆర్‌ఏ జిల్లా అధ్యక్షుడు పోచయ్య, నాయకులు స్వామి, నరేందర్, నారాయణలున్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



జీడిపల్లిలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు రమేశ్

మనోహరాబాద్: మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యా శిబిరానికి విశేష స్పందన లభించింది.జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జీడిపల్లి గ్రామ పంచాయతీలో శిబిరాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా కంటి వైద్యుడు రమేశ్ మా ట్లాడుతూ... మావన శరీరంలో అతి ముఖ్యమైన పాత్ర పోషించేది కళ్లు మాత్రమేనన్నారు. అంతకు ముందు 96 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 12మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు రాధాబాయి, వీణా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట రూరల్: స్నేహ బంధు లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట ఆధ్వర్యంలో శనివారం డి ధర్మారంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో మార్కెటింగ్ మేనేజర్ ఆఫ్ మెడిసిటీ దవాఖాన డాక్టర్లు నాయుడు, సంజయ్, రఘురాములు పరీక్షలు నిర్వహించారు. స్నేహబంధు లయన్స్‌క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్ వి సత్యనారాయణ,సభ్యులు బాదె గురువయ్య,శ్రీనివాసరావు, దామోదర్‌రావు,ఐరేని రవీందర్‌గౌడ్,దీప్‌చంద్ పాల్గొన్నారు.



డీ ధర్మారంలో

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలతో విద్యార్థుల్లో సామాజిక సేవ



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఏఎస్‌ఐ



మాట్లాడుతున్న సర్పంచ్

వెల్దుర్తి: ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలతో విద్యార్థుల్లో సామాజిక సేవా, బాధ్యత పెరుగుతుందని జడ్పీటీసీ లక్ష్మీశ్రీనివాస్, సర్పంచ్ మోహన్‌రెడ్డిలు అన్నారు. వెల్దుర్తిలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలు, విభిన్న మనస్తత్వాలు, కొత్త స్నేహాలు ఏర్పడడంతో పాటు బాధ్యతలు, సేవ చేసే గుణం అలవడుతుందన్నారు.వారం రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరంలో పారిశుద్ధ నిర్మూలనతో పాటు మూఢనమ్మకాలు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం యూనిట్-1 కోఆర్డినేటర్ డా గోపి మాట్లాడుతూ అవగాహన ర్యాలీలు, మూఢనమ్మకాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తామన్నారు. మరుగుదొడ్ల వాడకం, మహిళల ప్రాధాన్యత వంటి సామాజిక బాధ్యతలను ప్రజలకు వివరిస్తారన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన శ్రమదానంలో ఏఎస్‌ఐ శివకుమార్, కానిస్టేబుల్ దుగ్రేశ్‌లు విద్యార్థులతో కలిసి శ్రమదానం చేశారు.యూనిట్-2 కోఆర్డినేటర్ రాజేశ్వర్,ఈవో పద్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

11న నందిగామలో

రామాయంపేట: ఈనెల 11న నిజాంపేటలోని నందిగామలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించనున్నట్లు రామాయంపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ సంగు స్వామి,కో ఆర్డినేటర్ బాలప్రకాశ్‌లు తెలిపారు. శనివారం కళాశాలలో విలేకరులతో మాట్లాడారు. నందిగామలో నిర్వహించే శిబిరంలో విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతారన్నారు.గ్రామాన్ని అంతా శుద్ధిచేయడమే ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల లక్ష్యమన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

మెదక్‌రూరల్: పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి అశోక్‌కుమార్ అన్నారు. శనివారం మెదక్ మండలం కాజీపల్లి, కొంటూర్ గ్రామంలో పశువైద్యాధికారి ఉమామహేశ్వరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరంలో 339 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు.

యూకో బ్యాంక్ వేడుకలు

పాపన్నపేట: మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో యూకో బ్యాంక్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్యాంక్ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు మాట్లాడుతూ యూకో బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ లబ్ధిదారులకు ఎనలేని సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గోల్డ్‌లోన్ అందిస్తున్నామని, దీనికి 58 పైసల మిత్తి మాత్రమే తీసుకుంటున్నట్లు మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

శబరికి తరలిన స్వాములు

రామాయంపేటరూరల్: ఎంతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించి 41 రోజులు పూర్తి చేసుకొని స్వాములు శబరిమలకు భయలు దేరారు. దామరచెరువు గ్రామానికి చెందిన స్వాములతో పాటు భక్తులు కూడా వెళ్లారు. అంతకు ముందు స్వాములకు పెద్దమ్మ ఆలయం వద్ద భిక్ష ఏర్పాటు చేశారు. శబరిమలకు వెళ్తున్న స్వాములను, భక్తులను గ్రామస్తులు క్షేమంగా వెళ్లి రావాలని అన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

వెల్దుర్తి: అయ్యప్పమాల ధరించిన ప్రసాద్‌గౌడ్ శుక్రవారం రాత్రి అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు.

భూములు కావాలి.. అమ్ముతారా..

- దళితులకు భూ పంపిణీ కోసం కొనుగోలు
- రూ.19 కోట్లతో 270 ఎకరాల కొనుగోలుకు సిద్ధం
- భూములు అమ్మదలిచిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి



మెదక్ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితులకు 3 ఎకరాల భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలోని భూమి లేని వ్యవసాయాధారిత దళిత కుటుంబాలను భూయజమానులుగా చేయుటకు జిల్లాలో రూ.19 కోట్లతో 270 ఎకరాల భూమిని కొనుగోలు చేయనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈవో దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఒకే దగ్గర కనీసం 6 ఎకరాల పైబడి భూమి ఉన్న అట్టి భూమిని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి దళితులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లాలో భూమి కలిగి ఉన్న పట్టాదారులు వారి భూమిని అమ్మడానికి సిద్ధంగా ఉన్నట్లైతే వారి సమ్మతి మేరకు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్సు ప్రతులు సంబంధిత మండల తహసీల్దార్‌కు లేదా మెదక్ ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్‌కు అందజేయాలని సూచించారు. భూములను పరిశీలించి సాగునీటి వనరులు ఉన్న వాటికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. నీటి వసతి లేని భూములు కూడా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. నీటి వనరులు ఉన్నవాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. భూములు అమ్మే పట్టాదారులకు ప్రభుత్వ నిబంధనలు, మార్కెట్ ధరలను పరిశీలించి ఎకరానికి రూ.2 నుంచి 7లక్షల వరకు చెల్లించనున్నట్లు తెలిపారు. పట్టాదారులకు ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములు కొనుగోలు చేయమన్నారు. కావున భూములు అమ్మే పట్టాదారులు సంబంధిత అధికారులకు లేదా ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ lplds.cgg.gov.in లో నేరుగా నమోదు చేసుకోవచ్చు అన్నారు. లేదా ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్‌ను సెల్.నం. 9849905994 ద్వారా సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన



ముగ్గు వేస్తున్న విద్యార్థిని

గజ్వేల్‌టౌన్/వర్గల్/జగదేవ్‌పూర్/కొండపాక : గజ్వేల్ పట్టణంలోని వందపడకల దవాఖాన ఆవరణలో శనివారం ఉదయం నమస్తే తెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గులపోటీలకు విశేష స్పందన వచ్చింది. ముగ్గుల పోటీలకు పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, ఎడ్యుకేషన్ హబ్ నుంచి విద్యార్థులు అధికంగా విచ్చేసి పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో 50మంది మహిళలు పాలుపంచుకోగా వారితో పాటు ఓ సహాయకురాలు పాల్గొన్నారు. ఉదయం 10నుంచి 12గంటల వరకు వేసిన ముగ్గులను పర్యవేక్షకులు తహసీల్దార్ నిర్మల, ప్రముఖ వైద్యురాలు పద్మాజ్యోతి, శైలజ, లెక్చరర్ సునీతలు పరిశీలించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ముందుగానే ముగ్గుల పోటీల్లో పాల్గొనే వారి కోసం దవాఖాన ఆవరణలో నెంబర్లతో బాక్సులను కేటాయించారు. ఒక్కొక్కరుగా 50మంది మహిళలు వారికి కేటాయించిన బాక్సుల్లో ముగ్గులను అందంగా రంగులతో తీర్చిదిద్దారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా అమ్మవారి ప్రతిమలు, గొబ్బిళ్లు, పచ్చతోరణాలు, సంక్రాంతి జ్యోతులతో కూడిన ముగ్గులను వేశారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖచిత్రంతో పాటు అందులో స్వచ్ఛభారత్, హరితహారం, దేశ సమగ్రతను తెలిపే చుక్కల ముగ్గులను వేశారు. నమస్తే తెలంగాణ దినపత్రిక పేరుతో యువతులు ఆకట్టుకునే విధంగా చుక్కల ముగ్గును వేశారు. మధ్యాహ్నం 12గంటల వరకు వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతల పర్యవేక్షణలో విజేతలను ఎంపిక చేశారు. 50 మంది పాల్గొన్న ఈ పోటీల్లో నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో మరో 10మందికి కన్సలేషన్ బహుమతుల కింద ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. వీరితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులను అందజేశారు.



ముగ్గులు వేస్తూ..

పర్యాటక కేంద్రంగా రంగనాయకసాగర్

15 రోజుల్లోగా ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి

సిద్దిపేట కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : రంగనాయకసాగర్‌ను పర్యాటక కేంద్రంగా, మినీ ట్యాంకుబండ్‌పై శిల్పారామం నిర్మాణానికి 15 రోజుల్లోగా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఈ మేరకు సిద్దిపేట కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతకుమారి, ఇరిగేషన్ ఈఈ ఆనంద్, అర్బన్ టౌన్‌ప్లానింగ్ కన్సల్‌టెంట్ శ్రీనివాస్‌తో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని మినీ ట్యాంకుబండ్ కోమటి చెరువు వద్ద శిల్పారామం, రంగనాయకసాగర్‌ను అత్యంత ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలు చేపట్టారన్నారు. మినీ ట్యాంకుబండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు చేసి టూరిజం స్పాట్‌గా మార్చేందుకు కావాల్సిన మాస్టర్ కాన్సెప్ట్ ప్లాన్‌ను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అర్బన్ ప్లానింగ్ కన్సల్‌టెంట్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. జిల్లాలోని జలశయాల వద్ద పర్యాటక కేంద్రంగా చేపట్టే అంశాల పై సుదీర్ఘంగా చర్చించామని, రంగనాయకసాగర్‌పై ప్రత్యేక దృష్టి సారించి మంచి వారంతపు విడిదిగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆ ప్రాంతంలోనే స్పోర్ట్స్ గ్యాలరీ, వాటర్ గేమ్స్, చిన్నారుల ఆట స్థలాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేట జిల్లాలో రిజర్వాయర్లు నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా, పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన చోట ప్రతిపాదనలు రూపొందించాలని డీఆర్వో, నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, రిటైర్డ్ ఆర్డీవో మనోహర్‌లతో కలిసి భూసేకరణ అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పరమేశ్వర్ ఉన్నారు.

11న మల్లన్న ఆలయంలో వేలంపాట

చేర్యాల : కొమురవెల్లి మల్లికార్జునస్వామి వారి ఆలయంలో ఈ నెల 11వ తేదీన దేవాలయానికి సంబంధించిన సీల్డు టెండర్, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం.రామకృష్ణారావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వామి వారికి భక్తులు మొక్కుల రూపంలో సమర్పించుకునే తలనీలాలు పోగు చేసుకొనే లైసెన్స్ హక్కు, ఒడి బియ్యం పోగు చేసుకునే హక్కులకు, వెండి కోర మీసాలు అమ్ముకునే, శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయాలు, పూజా సామాగ్రి విక్రయించుకునే హక్కులు సంబంధించిన వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. తలనీలాలకు సంబంధించి ఈ-టెండరు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీల్డు కమ్ బహిరంగ వేలంలో పాల్గొనే వారు ఆయా అంశాల వారీగా డిపాజిట్ల సొమ్మును ఏదేని జాతీయ బ్యాంకులో కార్యనిర్వహణాధికారి, మల్లికార్జునస్వామి దేవస్థానం, కొమురవెల్లి పేరిట చెల్లుబాటు అయ్యే విధంగా డీడీలు తీసి 11వ తేదీ మధ్యాహ్నం 1గంట వరకు షెడ్యూలుకు జతపరిచి టెండర్ బాక్స్‌లో వేయాలన్నారు. షెడ్యూలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 9వ తేదీ గడువని, షెడ్యూలు జారీ చేసేందుకు 10, 11వ తేదీన మధ్యాహ్నం 12గంటలకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ-టెండర్‌లో పాల్గొనే వ్యక్తులకు టెండర్‌ను 9వ తేదీలోగా దాఖలు చేయాలని, టెక్నికల్ బిడ్, ఫైనాన్షియల్ బిడ్ 10న ఓపెన్ చేస్తామన్నారు. ఈ టెండర్ వివరాలను ఆన్‌లైన్లో WWW.tender.telangana.govt.in వెబ్‌సైట్‌లో లభిస్తాయన్నారు.